క్లుప్తంగా

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ



చారకొండ: పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటునట్లు ఎంపీడీఓ జయసుధ అన్నారు. మంగళవారం మండలంలోని అగ్రహారంతండా, గైరాన్ తండాలను ఆమె సందర్శించారు. అనంతరం గ్రామంలో నర్సరీ, ప్రకృతి వనం, కంపోస్టు షెడ్లను పరిశీలించారు. అదేవిధంగా నూతనంగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాల కోసం స్థలాలను పరిశీలించారు. వారి వెంట ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

చెక్కుల పంపిణీ



లింగాల: నల్లమల అటవీ ప్రాంతంలో ఏటు నెలల కిందట చిరుత దాడిలో మృతి చెందిన పశువులకు సంబంధించి మంగళవారం మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ వీరేశం పశువుల యజమానులకు నష్ట పరిహారం కింద చెక్కులను పంపిణీ చేశారు. లింగాలకు చెందిన లింగయ్యకు రూ.10 వేలు, ఎర్రపెంటకు చెందిన లింగస్వామి రూ. 5 వేల చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ ఖాదర్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళపై కేసు నమోదు

ఉప్పునుంతల: మండలంలోని గుట్టమీదితండాకు చెందిన మహిళ జర్పుల పిక్లీ నిషేధిత నాటుసారాను మంగళవారం పోలీసులకు పట్టుబడిందని ఎస్ఐ గురుస్వామి తెలిపారు. కట్లబండ కేజీబీవీ పాఠశాల సమీపంలో తండా స్టేజీ ఎదుట పోలీసులు తనిఖీ చేయగా మహిళ వద్ద నాటుసారా గుర్తించినట్లు పేర్కొన్నారు. మూడు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కూరగాయల విత్తనాల పంపిణీ



లింగాల: మండలంలోని కొత్తకుంటపల్లి, అవుసలికుంట గ్రామాలలో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం చెంచు రైతులకు ఉచితంగా 10 రకాల కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ పెద్దులు మాట్లాడుతూ ఆయా గ్రామాలలో ఇప్పటికే ప్రగతి సేవా కేంద్రం ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు విత్తనాలను పంపిణీ చేశామన్నారు. సర్పంచ్‌లు పర్వతాలు, ఎల్లయ్య, కురుమయ్య, సూరి, శ్రీను, శివయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన

కొల్లాపూర్: పట్టణంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో స్వచ్ఛత అంశాలపై మంగళవారం విద్యార్థులకు మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ గూర్చి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఫారుఖ్, రంజిత్, రమణ, చిరంజీవి తదితరులున్నారు.

ఇబ్రహీంపట్నం ఇన్‌చార్జ్‌గా పట్టణవాసి

కందనూలు: జిల్లా కేంద్రానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూసిరెడ్డి సుధాకర్ రెడ్డిని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, డీకే అరుణ, ఆచారిలకు కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కులు అందజేత



చారకొండ: మండల కేంద్రంతో పాటు తుర్కలపల్లి, తిమ్మాయిపల్లి, మర్రిపల్లి గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులను అచ్చంపేట్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జయసుధ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, మర్రిపల్లి సర్పంచ్ నరేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ జెండా ఎగురేస్తాం

పెంట్లవెల్లి: వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించుకొని బీఆర్ఎస్ జెండాను ఎగురేస్తామని మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు, దళితులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు.



కోడేరులో



చారకొండలో



తెలకపల్లిలో..



ఉప్పునుంతలలో

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



ఉప్పునుంతలలో

నాగర్‌కర్నూల్‌రూరల్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహాలకు, చిత్రపటాలకు కుల సంఘాలు, ప్రజా సంఘాలు, కమ్యూనిస్ట్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మారేడు శివశంకర్, సీపీఐ టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపిచారి, సహాయ కార్యదర్శి రామస్వామి, శివ పాలెం నర్సింహులు, కుంభం మల్లేష్‌గౌడ్, తాళ్ల నిరంజన్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి ఏఐసీసీ ఓబీసీ సెల్ జాతీయ కోఆర్డినేటర్ కేతూరి వెంకటేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. కరీం, గంగాచారి, శంకర్, కురుమయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలో ఐలమ్మ జయంతి వేడుకలకు ఏఐసీసీ ఓబీసీ సెల్ జాతీయ కోఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కారంగి బ్రహ్మం హాజరయ్యారు.

అచ్చంపేట: మున్సిపల్ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండు ఎదుట ఐలమ్మ జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహాగౌడ్, కమిషనర్ శ్రీహరిరాజు, వైస్ చైర్మన్ పోరెడ్డి శైలజ, కౌన్సిలర్లు మన్నుప్రసాద్, రమేష్‌రావు, గౌరిశంకర్, మేనేజర్ అనిత, సుంకరి బాలరాజు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని నిర్వహించిన ఐలమ్మ జయంతి వేడుకలకు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్ బోజిరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, గోపాల్, మల్లయ్య పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ మోపతయ్య, కట్టా అనంతరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటయ్య, నిరంజన్, కృష్ణయ్య, భాస్కర్, విజయ్, నాగయ్య పాల్గొన్నారు.



బిజినేపల్లిలో ఐలమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

తెలకపల్లి: మండల కేంద్రంలోని కాంప్లెక్స్ కార్యాలయం ఎదుట ప్రధాన రోడ్డు పక్కన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని రజక సంఘం నాయకులు బోగరాజు బక్కయ్య, సర్పంచ్ సురేఖ ఆవిష్కరించారు.

చారకొండ: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, మాజీ జడ్పీటీసీ వెంకట్ గౌడ్‌లు ఐలమ్మ చిత్రాపటానికి నివాళులర్పించారు. నందం, సభ్యులు జగదీష్, అంజనేయులు, శంకర్, ఉన్నారు.

బిజినేపల్లి: మండలంలోని పాలెం ప్రయాణ ప్రాంగణం ఎదుట బీజేపీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీప్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జాకీర్ హుస్సేన్, తిరుపతయ్య, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట రజక సంఘం మండల అధ్యక్షుడు చర్లపల్లి రాములు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 128వ జయంతి నిర్వహించారు.



కల్వకుర్తిలో ఐలమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు



అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో



నాగర్‌కర్నూల్‌లో

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



లింగాల: వరి పంట తెగుళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని వల్లభాపూర్ శివారులో సాగు చేసిన వరి పంటను మంగళవారం ఏఓ పరిశీలించారు. ప్రస్తుతం పంట పిలకల దశ నుంచి చిరు పొట్ట దశలో ఉన్నందున చీడపీడల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమయంలో ఎకరాకు 35 కిలోల యూరియా, మరో 15 కిలోల పొటాష్‌ను చల్లుకోవాలని సూచించారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



కొల్లాపూర్: పట్టణంలోని చౌనివీధి నుంచి ఖాదర్‌పాషా దర్గా వరకు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి పరిశీలించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం 11వ వార్డులో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏఈ విద్యాసాగర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రుక్మద్దీన్, నాయకులు చంద్రశేఖరాచారి, బోరెల్లి మహేష్, ఫయాజ్, హుస్సేనీ తదితరులున్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు

జిల్లా వ్యాప్తంగా వినాయక నవరాత్రోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గణేశ్ మండపాలలో నాయకులు, కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద అన్నదానం చేశారు. రాత్రివేళ భజనలు, కోలాటాలు, బతుకమ్మలు ఆడుతూ అలరించారు. పెద్దకొత్తపల్లిలో సయ్యద్, షాహిదాబేగం దంపతులు గణనాథునికి పూజలు చేసి భక్తులకు అన్నదానం చేసి ఆదర్శంగా నిలిచారు. -సాక్షి, నెట్‌వర్క్



పెంట్లవెల్లిలో



కల్వకుర్తిలో పూజలు చేస్తున్న మహిళలు

వినాయక లడ్డూ రూ.40 వేలు

చారకొండ: మండలంలోని జూపల్లిలో భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం మండపం వద్ద 5 కేజీల లడ్డూను గ్రామానికి చెందిన మంతోజు సురేష్ రూ.40 వేలు, రెండో లడ్డూ కడారి మల్లయ్య రూ.18 వేలకు వేలం పాటలో దక్కించుకున్నారు. అనంతరం వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. యువకులు నృత్యాలు చేస్తూ సాగనంపారు. వెంకటయ్య యాదవ్, ఎస్‌కే ముస్తాఫా గ్రామస్తులు, మహిళలు ఉన్నారు.

నేడు పశువుల సంతవేలం

అచ్చంపేట: మున్సిపల్ కార్యాలయంలో పశు సంతవేలాన్ని ఈనెల 27న ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ శ్రీహరిరాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. డీడీలు చెల్లించిన వారు సకాలంలో హాజరుకావాలని కోరారు.

అసంక్రమిత వ్యాధులపై భయాందోళన చెందొద్దు



నాగర్‌కర్నూల్ క్రైం: అసంక్రమిత వ్యాధులపై భయాందోళన చెందొద్దని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటదాసు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సాయిగార్డెన్స్‌లో అసంక్రమిత వ్యాధులపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీపీ, షుగర్, క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్‌తో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి సరైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ప్రదీప్, డా. స్వరూప, ఎన్‌సీడీ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్‌కుమార్, కవిత పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం

కొల్లాపూర్: హైదరాబాద్‌లో అక్టోబర్ 4న నిర్వహించే ఎస్సీ ఉపకులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బెబిన బీరయ్య కోరారు. మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పోస్టర్లను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా బీఆర్ అంబేడ్కర్ మనుమడు ప్రకాష్ అంబేడ్కర్, కొమురం భీం మనుమడు సోనేరావ్‌లు హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కప్పెర నర్సింహ్మ, ఓరె మల్లయ్య, గోపాల శేషయ్య, కొడిగంటి నర్సింహ్మ, దివాకర్ తదితరులున్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

రోడ్లు ఊడుస్తూ అంగన్‌వాడీ టీచర్ల నిరసన



బల్మూర్‌లో చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు



తెలకపల్లిలో

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్ల సమ్మె కొనసాగింది. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కొల్లాపూర్: ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో అంగన్‌వాడీ వర్కర్ల సమ్మె కొనసాగింది.

బల్మూర్: మండల కేంద్రంలో భాగంగా చెవిలో పువ్వులు పెట్టుకొని అంగన్‌వాడీ టీచర్లు నిరసన తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని లింగాల, ఉప్పునుంతల, బల్మూర్ మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు రోడ్లను ఊడుస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. గోపస్ లక్ష్మణ్ మద్దతు తెలిపారు.

దివ్యాంగులు కాంగ్రెస్‌లో చేరిక అవాస్తవం

మన్ననూర్: అచ్చంపేట నియోజకవర్గంలోని దివ్యాంగులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటనలు చేయడం సరికాదని ఎన్‌పీఆర్‌డీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. మంగళవారం మండల అధ్యక్షుడు జోగీరాం, దివ్యాంగులతో కలిసి స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చైతన్య దివ్యాంగుల హక్కుల అధ్యక్షురాలుగా చెప్పుకుంటున్న తిరుపతమ్మ అసలు దివ్యాంగురాలే కాదన్నారు. సోమవారం అచ్చంపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో దివ్యాంగులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆమె చెప్పడం నీతిమాలిన చర్యగా అభివర్ణించారు. ఓట్ల కోసం డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ దివ్యాంగులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ ఓట్లు దండుకునేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన విమర్శించారు. అవాస్తవాలు ప్రచారం చేయొద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో దివ్యాంగులు పర్రె ప్రసాద్, రామ్మోహన్, రాములు, తిరుపతి, సంతోష్, లక్ష్మి, హాతి, సూర్యం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్

మహేంద్రనాథ్ మృతికి సంతాపం

అచ్చంపేట: నాగర్‌కర్నూలు ఇరిగేషన్‌శాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న మహేంద్రనాథ్ గుండెపోటుతో మృతి చెందడంపై అచ్చంపేట ఇరిగేషన్‌శాఖ ఉద్యోగులు మంగళవారం సంతాపం తెలిపారు. ఈసందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. మహేంద్రనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఈఈ సంజీవరావు కోరారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

లింగాల: మండల కేంద్రంలోని శివారులో వ్యవసాయ పొలంలో విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు రామావత్ జగదీష్ సంబంధించిన గేదె మేత మేస్తుండగా వ్యవసాయ పంపు సెట్‌కు సంబంధించిన తీగకు తగిలి అక్కడిక్కడే మృతి చెందింది. గేదె విలువ రూ. 75 వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

ఎంపీడీఓకు సమ్మె నోటీస్ అందజేత



కోడేరు: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల అధ్యక్షుడు శేఖర్‌సాయిబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేశారు. గతంలో 34రోజులు సమ్మె చేసిన ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు తమ డిమాండ్లను పరిష్కరించలేదన్నారు. కార్యక్రమంలో శ్రీను, చంద్రయ్య, నర్సింహ్మ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మహా రాజ శ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి నాగర్‌కర్నూల్

O.S No. 53 of 2023

Between:

Smt.Eppatoori Pedda Jangamma ...Plaintiff

AND

To whom so ever concerned ...Defendent.

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా కక్షి దారుడు అయిన శ్రీమతి ఇప్పటూరి పెద్ద జంగమ్మ తండ్రి కీ.శే. ఆకుల లింగయ్య భర్త కీ.శే. పెంటయ్య R/o వేలట్టపల్లి గ్రామం గారి తన చనిపోయిన సోదరుడు అయిన కీ.శే. ఆకుల జంగయ్య తండ్రి కీ.శే. ఆకుల లింగయ్య R/o ఎండబెట్ల గ్రామం గారికి Class-2 వారసురాలిగా నిర్ధారణ చేయమని పైన పేర్కొన్న కేసు ద్వారా సివిల్ దావా వేసినారు. నా కక్షిదారున్ని కీ.శే. ఆకుల జంగయ్య గారికి వారసురాలిగా నిర్ధారించడంలో ఎవరికైన అభ్యంతరము ఉన్నచో పైన పేర్కొన్న రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ముందు తేది:18-10-2023 రోజున ఉ. 10-30 నిలకు స్వయంగాగాని లేదా న్యాయవాదిగారి ద్వారా గాని హాజరై తన అభ్యంతరములను తెలుపగలరు.

అట్లుకానిచో మీ పరోక్షములో కేసు తీర్మానించబడును.

తేది:25-09-2023 | I.A No: 223 / 2023 IN
స్థలం:నాగర్‌కర్నూల్ | O.S.No: 53 of 2023

11-09-2023 రోజు జడ్జిగారి కోర్టు ఉత్తర్వుల ద్వారా

ఇట్లు

బోనాసి రాంచంద్రయ్య, న్యాయవాది

నాగర్‌కర్నూల్ జిల్లా, సెల్ : 9000366078.

ఏఐటీయూసీ పోరాటంతోనే జీఓ విడుదల



మాట్లాడుతున్న శివశంకర్

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల వేతన బకాయి బిల్లుల జీఓ విడుదల ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే విడుదల చేసిందని జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20 నుంచి కార్మికులు సమ్మె బాట పట్టారని దీంతో ప్రభుత్వం జీఓ నంబర్ 138, 139, 141లను విడుదల చేసిందని అన్నారు. నాయకులు చినపాగ శ్రీనివాసులు, వర్కర్లు ఎల్లమ్మ, నాగమ్మ, పార్వతమ్మ, దేవమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆశావర్కర్ల నిరవధిక సమ్మె



నాగర్‌కర్నూల్‌లో మాట్లాడుతున్న పర్వతాలు



బల్మూర్‌లో

జిల్లా వ్యాప్తంగా ఆశావర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం రెండోరోజు కొనసాగింది. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె శిబిరంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు మద్దతు తెలిపారు. కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చారకొండ, ఉప్పునుంతల, తెలకపల్లి మండల కేంద్రాల్లో సీఐటీయూ నాయకులు, తాడూరులో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, కల్వకుర్తిలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి సంఘీభావం ప్రకటించారు. తెలకపల్లి మండల కేంద్రంలో ఆశావర్కర్లు చెవిలో పూలు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. బల్మూరులో ఆశావర్కర్లు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. - సాక్షి, నెట్‌వర్క్

కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తాం



పరీక్షలు చేయించుకుంటున్న మున్సిపల్ సిబ్బంది

అచ్చంపేట: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెల వైద్య పరీక్షలు నిర్వహించి అందుకు అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తామని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహాగౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించి వివిధ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛత హై సేవా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు, వైస్ చైర్మన్ పోరెడ్డి శైలజ, కౌన్సిలర్లు మన్నుప్రసాద్, రమేష్‌రావు, గౌరిశంకర్, గడ్డం రమేష్, అశోక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.